పాత మ్యాపులతోనే చెరువుల హద్దుల గుర్తింపు

జిల్లాలో 620 చెరువులకు 97 గుర్తింపు పూర్తి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చెరువుల అభివృద్ధికి శ్రీకారం

మేడ్చల్, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ హద్దుల గుర్తింపు సర్వేలో పాత మ్యాపులతో ద్వారానే గుర్తిస్తున్నారు. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 620 చెరువులు ఉండగా, ఇప్పటి వరకు 97 చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ హద్దులను నిర్ణయించి నోటీఫై చేశారు. మరో 110 చెరువులకు సంబంధించి హద్దులను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించారు. మిగతా 413 చెరువుల హద్దులను గుర్తించేందుకు రెవెన్యూ సర్వేయర్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు హద్దులను గుర్తించేందుకు గ్లోబల్ పోజిషనింగ్ సిస్టం యంత్రాలను ఉపయోగిస్తున్నారు. అయితే, చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ హద్దులను తిరిగి పాత మ్యాపుల ద్వారానే గుర్తిస్తున్నారు. 413 చెరువుల హద్దుల గుర్తింపును రెండు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. హద్దుల పూర్తి అనంతరం చెరువుల సమీపంలో ఉన్న లే అవుట్లపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులకు అప్పట్లోనే హద్దులను గుర్తించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేశారు. చెరువులను అభివృద్ధి చేసి నూతనంగా చెరువు కట్టలను నిర్మించి చెరువుల చుట్టూ కంచె చేశారు. డ్రైనేజీ నీరు చెరువులోకి రాకుండా నీటి శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడితతీత పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం, చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ హద్దుల గుర్తింపు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తయారు చేసిన మ్యాపుల ద్వారానే డీజీపీఎస్ సాయంతో గుర్తిస్తున్నారు.

వృద్ధ దంపతుల దారుణ హత్య

బాగ్ అంబర్‌పేట, సాయిబాబానగర్ కాలనీలో ఘటన

ఆలస్యంగా వెలుగులోకి..

వృద్ధురాలి ఆభరణాలు మాయం..

రంగంలోకి పోలీసులు.. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు

అంబర్ పేటలో దారుణ హత్యకు గురైన వృద్ధదంపతులు (ఫైల్)

గోల్నాక, అక్టోబర్ 19 : అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకున్నది. వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్ అంబర్‌పేట, సాయిబాబానగర్ కాలనీలో మూడంతస్థుల భవనంలోని కింద ఫ్లోర్‌లో పి.లింగారెడ్డి(71), ఊర్మిలాదేవి(69) వృద్ధ దంపతులు నివాసం ఉంటున్నారు. లింగారెడ్డి పంజాబ్ నేషనల్ బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వహించి రిటైర్డ్ కాగా.. వీరికి ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె కుటుంబం కొంపల్లిలో నివిసిస్తుండగా, మిగిలిన ఇద్దరు అమెరికాలో స్థిరపడ్డారు. కాగా.. గత గురువారం ఉదయం కొంపల్లిలో ఉండే పెద్ద అల్లుడు జైపాల్.. అత్త మామలతో ఫోన్ మాట్లాడి.. తిరిగి శనివారం ఉదయం ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. వెంటనే అదే ప్రాంతంలో ఉండే స్నేహితుడు రవీంద్రకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. అతను ఉదయం 11గంటల సమయంలో వెళ్లి తలుపులు తెరిచి చూడగా.. లింగారెడ్డి, ఊర్మిలా దేవిలు హత్యకు గురై ఉన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు..డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. లింగారెడ్డి మృతదేహం బెడ్ రూంలో రక్తపు మడుగులో పడి ఉండగా, ఊర్మిల దేవి మృతదేహం బాత్‌రూంలో పడి ఉంది. వీరిని బలమైన వస్తువులతో కొట్టి హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఊర్మిలదేవి చేతికి ఉండాల్సిన బంగారు గాజులతోపాటు మెడలో పుస్తెలతాడు లేదని పోలీసులు గుర్తించారు. వృద్ధ దంపతులు ఒంటరిగా ఉంటున్నట్లు గుర్తించిన వ్యక్తులే ఈ హత్యలు చేసి ఉం టారా.. లేక దొంగతనానికి వచ్చిన దుండగులు హత్యచేసి ఉంటారా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతదేహాలు కుళ్లిన స్థితిలో ఉండడంతో ఈ హత్యలు గత గురువారం రాత్రి జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని .. పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

డబ్బు కోసం చంపేశాడు

మద్యం మత్తులో నానమ్మతో గొడవ.. గోడకేసిబాది హత్య

పోలీసుల అదుపులో నిందితుడు

రావల్‌కోల్‌లో ఘటన..

హత్యకు గురైన బాలమ్మ(ఫైల్), నిందితుడు ప్రశాంత్

మేడ్చల్, అక్టోబర్ 19 : మద్యం మత్తులో ఓ యువకుడు దారుణానికి పాల్పడ్డాడు.. డబ్బుల కోసం నానమ్మను గోడకేసి బాది హత్య చేశాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. పోలీస్ స్టేషన్ పరిధిలోని రావల్‌కోల్ గ్రామానికి చెందిన బందెల బాలమ్మకు కొడుకు ఉన్నాడు. అతడికి కుమారుడు ప్రశాంత్‌తో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా.. బాలమ్మ.. తనకు ఉన్న వ్యవసాయ భూమిని విక్రయించగా.. వచ్చిన డబ్బుతో ఇద్దరు మనవరాళ్ల పెండ్లికి సాయం చేసింది. అయితే మనువడు ప్రశాంత్ 10వ తరగతి వరకు చదివి.. చిన్నా, చితకా పనులు చేస్తూ మద్యానికి బానిసయ్యాడు. మనవరాళ్లకు సాయం చేసినట్టు తనకు కూడా డబ్బులు ఇస్తే బైక్ కొంటానని కొంతకాలంగా నానమ్మను వేధిస్తున్నాడు. ఈ విషయంలో గొడవలు కూడా జరిగాయి. రెండు రోజుల కిందట పెండ్లి అయిన ఇద్దరు మనవరాళ్లు కూడా వచ్చారు. వారి సమక్షంలో శుక్రవారం ఉదయం మరోసారి డబ్బుల కోసం గొడవ జరిగింది. వారుకూడా .. మద్యానికి బానిసై ఇష్టానుసారంగా డబ్బులు ఖర్చు చేస్తే నానమ్మ ఎలా డబ్బులు ఇస్తుందని ప్రశాంత్‌ను మందలించారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ప్రశాంత్.. సాయంత్రం బయటికి వెళ్లి, మద్యం తాగి ఇంటికి వచ్చాడు. మళ్లీ డబ్బుల కోసం డిమాండ్ చేస్తూ నానమ్మ తలను గోడకేసి బాదాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

SPOKEN ENGLISH

★Learn Spoken English Online. Call: B.Venkateshwarloo, M.A. English. 9502699896. NT-334836

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

BUSINESS OFFER

★ప్రతిరోజూ రూ. 3,000/- నుండి 50,000/- సంపాదించే సువర్ణావకాశం... 100% నిజం, నిజాయితీగా, చట్టబద్ధంగా, మనం సంపాదిస్తూ, 10 మందికి ఉపాధి. ఇ-బైక్ వ్యాపారం: 9030769178. NT-335086

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

PLOT FOR SALE

★Uppal Depot, 117 Sq.Yds., North Face, Plot Size: 25 X 42, Near Maangalya Mall, Medipally, Bank Loan Available, Plz. Contact: 9972647628. NT-335091

★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-338776

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే॥క॥, ఆల్ డె॥, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726

★Yapral Near Durgamma Temple, 135 Sq.yds., East Face, Bore & Electricity is available. Plots Size: 30 x 41, 20 Ft. Road. Plz. Contact: 9849606836, 9100278027. NT-334809

★Adibatla, Kongarakalan closed to ORR Service Road HMDA Open Villa Plots Nr. TCS, Foxconn, Loans avil. 8978035687. NT-339355

LAND FOR SALE

★45 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. సూర్యాపేటకు 21 Km. దూరంలో గడ్డిపల్లి గ్రామం, గరిడేపల్లి మండలంనందు. Ph: 9697996996, 6305404711. NT-335096

★MANGO FARM for Sale: 12.5 Acres, 1 Km. from Siddipet Mustabad "T" Junction Road with 2 Borewells, Total Fencing. Ph: 9849633388 / 9391515600. NT-98790

FLAT FOR SALE

★కమ్మరియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-338769

★Luxurious 3 BHK Flat for Sale: 2200 Sft., Ready to move, Each Floor One Flat, Near Astalaxmi Temple, Telephone Colony, Road No. 2, RK Puram. 9246733551, 9063829533. NT-336729

★Gaddiannaram, Dilsukhnagar: New 3 BHK 1670 & 1590 W/F Ready to move Flats for Sale. Ph: 8883888616. NT-05310

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-338777

★40 to 60 yrs. వారికి మాత్రమే, Real Estate రంగంలో భారతదేశంలోనే ప్రథమ స్థానంలోగల కార్పొరేషన్ కంపెనీలో మేనేజర్స్ కావలెను. నెలకు 2 Lkh. G.V.Reddy: 9491337309. NT-335083

★ఘటికేసర్, జోడిమెట్ల లేడీస్ హాస్టల్‌లో వంటమనుషులు స్త్రీ/పు భార్యాభర్తలైన & హౌస్‌కీపింగ్‌కు ఒంటరి మహిళ కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. Ph: 9949338350. NT-333089

★అనుభవజ్ఞులైన ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు & కార్పెంటర్లు కావలెను. ఆకర్షణీయమైన వేతనం ఇవ్వబడును. భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మంగళ్‌పల్లి, ఇబ్రహీంపట్నం నందు మ॥ 2.00 గంటల నుండి సా॥ 4.30 గంటల వరకు సంప్రదించగలరు. 9963477871 / 9963488553. NT-339353

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కం॥లో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. జీతం+కమీషన్. 9700021777. NT-335095

★మలక్‌పేట్ మసాలా కంపెనీలో పని చేయడానికి అనుభవం కలిగిన సేల్స్‌మెన్ కమ్ డ్రైవర్ కావలెను. జీతం+TA+DA మరియు కమీషన్ ఇవ్వబడును. ఫోన్: 9246107322, 8639905798. NT-335180

★మీ షాప్ లేదా ఇంటి నుండి ఫుడ్ ప్రోడక్ట్ ప్రమోట్ చేస్తూ... ప్రతినెలా 50,000/- సంపాదించండి. టీమ్‌లీడర్స్, డ్వాక్రా గ్రూప్ లీడర్స్ & టూవీలర్ కలిగిన స్త్రీలు, పురుషులు కావలెను. 7416242069 / 9908911536. NT-331790

★Req. Cashier, Female Waiter, South Indian Lunch & Tandoori Master, Housekeeping for Restaurant @ AS Rao Nagar. 9393123493, 7995900498. NT-334839-All

WANTED PLOTS

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720. NT-336725-All

WANTED DRIVERS

★Wanted DCM Drivers Eicher 6 Tyre. Star Roadlines: 8019392351, 7893902039. NT-335181

WANTED VEHICLE

★మలక్‌పేట్ మసాలా కంపెనీకి నెలవారీగా Tata Ace వెహికల్ Rentకు కావలెను. ఫోన్: 9246107322, 8639905798. NT-335853

TO-LET

★కెనరా నగర్, ఉప్పల్ డిపో దగ్గర 800 Sq.yds. ఖాళీ స్థలంలో 550 Sq.ft. రేకుల షెడ్ కిరాయికి ఇవ్వబడును. ఫోన్: 9440328785. NT-PB

FOR LEASE

★Balanagar Main Road: Commercial Space Lease, Ground + 3 Floors, 2 Lifts. Suitable for Banks (Already built with Strong Room & Locker room), MNC's, Super Markets, Shopping Malls. Each Floor 4500 Sft. 9395559999, 9966621349. NT-331791

FOR SALE

★Good Running Restaurant for Sale @ AS Rao Nagar with Equipments. Genuine Buyers Call: 9393123493, 7995900498. NT-334838

CHANGE OF NAME

★I, BADDAM MADHURI, W/o. Peddabavi Abhilash Reddy, R/o. H.No. 1-133, Badangpet, Balapur, Rangareddy, Telangana-500 058 have Changed My Name from 'BADDAM MADHURI' to 'PEDDABAVI MADHURI REDDY' for all purpose. NT-PB

★I, MODRECHA KEERTHI, D/o. Modrecha Sri Ramulu, R/o. Plot No. 255, Road No. 4, Judges Colony, Mansoorabad, Vanasthalipuram, Ranga Reddy District, Telangana State-500 070. Changed My Name from GADDAMEEDI KEERTHI, W/o. Gaddameedi Rohith Goud to MODRECHA KEERTHI and both the Names belong to me one and the same person. NT-335093

★GAZETTE NOTIFICATION: I, SAMSHRUTI KULKARNI (Age: 55 years), D/o VD Kulkarni, R/o. H.No. 2-1-11, Sarswathi Colony, Road No. 3, uppal, Hyderabad-500 039. Whereas My Name inadvertence had Recorded/mentioned in Share Certificate as SAUNSHRUTI KULKARNI instead of SAMSHRUTI KULKARNI. Shall hence forth with My Name is SAMSHRUTI KULKARNI. NT-335093

★I, ASHA PIDIGE, W/o. Ramesh Pidige, R/o. 15-71/102, Srinivasa Residency, Road No. 4, Tirumala Nagar, Almasguda, Balapur (M), Ranga Reddy (Dist.). Hereby announce that I have Changed My Name from ASHA PIDIGE to ASHA DANDE for all purposes. NT-336730

LOST

★I, KESHABOINA RAMESH alias KESHABOINA RAMESH KUMAR, S/o. K Rama Rao, R/o. H.No. 145/B, H.No. 1-32-168/1, Greenfields Colony, Dairy Farm Road, Kanajiguda, Lothkunta, Hyderabad-500 015, TS. I Lost My Original Passport vide bearing No: A6216888, while House shifting in the above said place. If found, pls. Contact me: 9866246677. NT-335094

GODOWN FOR LEASE

Storage Godown with VDF FLOORING consisting of 17589 sq.ft. (214½ x 82), height 22 ft. near Lakshmareddypalem, BOMMIDALA Godowns, Pedda Amberpet, Hyderabad besides Vijayawada-Hyderabad highway having ELECTRICAL connection and WATER facility available for Long Term lease
Interested parties may contact:
Mr. K. Nagireddy 99485 33503

PLOT FOR SALE

యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199

కావలెను

రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ పురుషులు అర్జెంటుగా కావలెను. మదీనాగూడ, చింతల్, అమీర్‌పేట, ఎ.ఎస్.రావు నగర్. 8500199996

LOST

★I, Smt. C.USHA, W/o. C.Krishna Rao Yadav, Age: 64y. I have Lost Page No. 5 out of 9 Pages in Original Sale Doct. No. 1681/2008, Dated 26/06/2008. If any found, please Call / inform to Ph: 9440048492. NT-Rajesh

★I, ZUBEDA Y CONTRACTOR, R/o. 3-18-P/67, Miamoon Manzil, Trimulgherry, Secunderabad have Lost My Original B.A. Degree Certificate with Roll No. 1020700018, issued by OU, in transit. If found, pl. Ph: 7207985253. NT-334840

★I, SRI KRISHNA CHANDRA SRI HARSHA TILAK, S/o. Nageswar Prabhala, Residing at F.No. C-603, Vazhraa Prathik, Nizampet, Hyderabad, Telangana. Lost My Old Original Passport No: Normal/G257103,1, Date of Issue: 23/08/2017 and Date of Expire: 2017, missing My Passport in Nizampet Limits of Bachupally PS. If anybody found, please Contact: 8978786589. NT-339352

★I, DASUGARI BALANDER GOUD, S/o. Dasugari Shankaraiah, R/o. H.No. 12-1-541/A, Bandlaguda (V) Nagole, Uppal (M), Medchal-Malkajgiri, T.S. I have Lost My Original Passport bearing No: E9565911, while traveling by Bike Bandlaguda to LB Nagar on 18/09/2024. If anybody found, Call: 7386116861. NT-339351

★I, KADAVATH NARYA NAYAK, S/o. Tharya Nayak, R/o. H.No. 4-36, Dadapur (V), Doma (M), Vikarabad Dist., T.S. My Digital Pattadar Pass Book cum Title Deed bearing No. T07050270146. I Lost My Original Digital Pattadar Pass Book while I shifted My House from Dadapur Thanda to Near My Agriculture Land. If anybody found, please Contact: 91 7730833619. NT-339354

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

లైంగికదాడిని అడ్డుకున్నందుకే హత్యలు

వృద్ధ దంపతుల హత్య కేసును ఛేదించిన కందుకూరు పోలీసులు

విచారణలో బయటపడిన మరో మహిళ హత్య కేసు..

సెల్‌ఫోన్ కాల్‌లిస్ట్‌తో నిందితుడు అరెస్టు

మన్సూరాబాద్, అక్టోబర్ 19: కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల 16న జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసును పోలీసులు ఛేదించారు. సెల్‌ఫోన్‌లో లభించిన క్లూతో నిందితుడిని పట్టుకున్నారు. లైంగికదాడికి యత్నించే క్రమంలో వృద్ధురాలిని హత్యచేసి.. ఆపై ఆమె భర్తను హత్యచేసినట్లు తేలింది. ఈ కేసులో నిందితుడి ఫింగర్ ప్రింట్‌సు పరిశీలించగా.. సంవత్సరంన్నర క్రితం జరిగిన మరో మహిళ హత్య విషయం బయటపడింది. ఈ హత్య కేసుల్లో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఎల్బీనగర్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు కేసు వివరాలు వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండలం, ముస్తిపల్లి గ్రామానికి చెందిన మూగ ఊశయ్య (70), మూగ శాంతమ్మ (65) దంపతులు.. అదే గ్రామానికి చెందిన మనోహర్‌కు చెందిన కందుకూరు, కొత్తగూడ గ్రామ పరిధిలో ఉన్న మామిడితోటలో పని చేస్తూ అక్కడే ఉంటున్నారు. ఈనెల 16న ఉదయం ఆ వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

వెలుగులోకి ఇలా..

పోలీసుల దర్యాప్తులో భాగంగా హత్యకు గురైన ఊశయ్య సెల్‌ఫోన్‌కు వచ్చిన ఇన్‌కమింగ్, ఔట్‌గోయింగ్ కాల్స్‌ను పరిశీలించారు. ఇందులో లభించిన సమాచారం మేరకు కందుకూరు మండలం, దాసర్లపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శివకుమార్ (25)పై అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో హత్య విషయం బయటపడింది. మనోహర్‌కు చెందిన మామిడి తోటలో మూడు ఎకరాలను కందుకూరుకు చెందిన మహేశ్ అనే వ్యక్తి కౌలుకు తీసుకుని సాగుచేస్తున్నాడు. మామిడితోటకు శివకుమార్‌ను బోరు పని కోసం మహేశ్ తీసుకువస్తుండేవాడు. ఈ క్రమంలో శివకుమార్ చూపు వృద్ధ దంపతులపై పడింది. ఒంటరిగా ఉంటున్నట్టు గుర్తించి.. ఈనెల 15న రాత్రి మామిడితోటకు వచ్చి శాంతమ్మపై లైంగిక దాడికి యత్నించగా ఆమె తీవ్రంగా ప్రతిఘటించింది. దీంతో ఆమెను కత్తితో పొడిచి హత్య చేశాడు. అడ్డుగా వచ్చిన ఆమె భర్త ఊశయ్యను సైతం హత్య చేసి పరారయ్యాడు. శుక్రవారం సాయంత్రం 5:30 గంటల సమయంలో నేడునూరు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఉప్పుల శివకుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే.. వృద్ధ దంపతులను హత్య చేసిన అనంతరం పుల్‌గా మద్యం సేవించి ఉన్న శివకుమార్‌కు తన సెల్‌ఫోన్ కనిపించలేదు. దీంతో హత్యకు గురైన ఊశయ్య సెల్‌ఫోన్ నుంచి తన సెల్‌కు ఫోన్ చేశాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. మద్యం మత్తులో ఉన్న శివకుమార్ తన సెల్‌ఫోన్ ఇంట్లో పెట్టి వచ్చిన విషయాన్ని మరచి.. ఊశయ్య సెల్‌ఫోన్ నుంచి ఫోన్ చేయడంతో పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. నిందితుడు శివకుమార్ ఫింగర్ ప్రింట్ చూడగా.. సంవత్సరంన్నర క్రితం జరిగిన మహిళ హత్య కేసులో లభించిన ఫింగర్ ప్రింట్ ఒక్కటేనని తెలిసింది .

విచారణలో మరో మహిళ హత్య కేసు

దంపతుల హత్య కేసును లోతుగా విచారణ చేపట్టిన కందుకూరు పోలీసులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. మద్యానికి బానిసగా మారిన ఉప్పుల శివకుమార్ తాగిన మైకంలో ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకుని హత్యలు చేస్తున్న విషయం బయటపడింది. ఏపీ, నెల్లూరు జిల్లా, ఒజిలి మండలం, మనవల్లి గ్రామానికి చెందిన నరేందర్‌రెడ్డి తన భార్య శైలజారెడ్డి (42), కుమారుడు క్రిష్ణారెడ్డితో కలిసి కందుకూరు మండలం, దాసర్లపల్లి గ్రామంలోని అరుణ ఫాంహౌజ్‌లో నివాసముండేవారు. కాగా.. 03-03-2023న రాత్రి 7:50 గంటల సమయంలో ఒంటరిగా ఉన్న శైలజారెడ్డిపై ఉప్పుల శివకుమార్ లైంగికదాడికి యత్నించగా.. ఆమె ప్రతిఘటించడంతో యాక్సా బ్లేడుతో గొంతు కోసి హత్య చేసి పరారయ్యాడు. నాటి నుంచి శివకుమార్ పరారీలో ఉన్నాడు. హత్య జరిగిన ప్రాంతం వద్ద లభించిన యాక్సా బ్లేడుపై లభించిన నిందితుడి ఫింగర్ ప్రింట్లను పోలీసులు సేకరించారు.. అయితే... వృద్ధ దంపతుల హత్య కేసులో అరెస్ట్ అయిన శివకుమార్ ఫింగర్ ప్రింట్‌ను పోల్చి చూడగా.. శైలజారెడ్డి హత్య కేసు మిస్టరీ వీడింది. ముగ్గురిని హత్య చేసిన నిందితుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. నిందితుడి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు బైకు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

బంజారాహిల్స్‌లో డ్రగ్స్ పట్టివేత

సిటీబ్యూరో, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను ఎస్‌టీఎఫ్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.2.15లక్షల విలువ చేసే 22.33గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే...నగరానికి చెందిన సుధాకర్‌రెడ్డి, నితిన్, ప్రకాశ్‌లు డ్రగ్స్‌కు అలవాటు పడ్డారు. తీరా డ్రగ్స్ కొనేందుకు డబ్బులు లేకపోవడంతో డ్రగ్స్ వ్యాపారంతోనే డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా పీలేరుకు చెందిన సుదర్శన్‌రెడ్డి వద్ద నుంచి రూ.5000వేలకు గ్రాము చొప్పున ఎండీఎంఏను కొనుగోలు చేసి నగరంలో రూ.6000కు గ్రాము చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో శనివారం బంజారాహిల్స్ రోడ్‌నం.7లో ద్విచక్రవాహనంపై డ్రగ్స్ తీసుకువెళ్తుండగా సమాచారం అందుకున్న ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితులను పట్టుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 22.33గ్రాముల ఎండీఎంఏ మత్తు పదార్థంతో పాటు ద్విచక్రవాహనం, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న సుదర్శన్‌రెడ్డిపై కూడా కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌టీఎఫ్ సీఐ మహేశ్, ఎస్ఐ వరదాభూపాల్, తదితరులు పాల్గొన్నారు.

కోట్లు కాజేసిన కిలాడీ దంపతుల అరెస్ట్

సిటీబ్యూరో, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ) : తన ప